# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్
## (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)



## భారతీ విద్యాపథకం

**Bharati Scheme for Education (BSE)**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC)లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం 2016-17 ఆర్థిక సంవత్సరానికి " భారతీ విద్యా పథకం"(BSE) ను ప్రవేశ పెడుతున్నది. ఈ పథకం క్రింద ఎంపిక చేసిన దరఖాస్తుదారులకు నిర్దిష్ట ప్రక్రియ ననుసరించి ఒకే దఫా ఆర్థిక సహాయంగా నిర్ధారిత మొత్తాన్ని చెల్లిస్తారు.

**ఆశయం**

బ్రాహ్మణ విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించటానికి ఒకే దఫా ఆర్థిక సహాయంతో ప్రోత్సహించటం.

**పరిధి**

ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలో 2016-17 విద్యా సంవత్సరంలో 1వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదువుతున్న బ్రాహ్మణ విద్యార్థులకు 'అనుబంధం'లో పేర్కొన్న నియమ నిబంధనల మేరకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- విద్యార్థి, అతని / ఆమె తల్లిదండ్రులు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై, ఆంధ్రప్రదేశ్ నివాసులై వుండాలి.
- తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షిక ఆదాయం రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు మాత్రమే) మించరాదు.
- 2016-17 సంవత్సరంలో పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్/ విశ్వవిద్యాలయంలో ఏదైనా రెగ్యులర్ కోర్సు అభ్యసిస్తున్న వారై యుండాలి.
- ఇంతకు ముందు సంవత్సరం చదువు వరకు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులై యుండాలి (అనగా ఇంతకు ముందటి సెమిస్టర్లు / సంవత్సరాలలో పూర్తి చేయని సబ్జెక్టులు ఏవీ లేని విద్యార్థులు మాత్రమే అర్హులు).
- ఇదే ప్రయోజనం కోసం మరియే ఇతర ప్రభుత్వ పథకం క్రిందఅతడు / ఆమె ఎలాంటి ఆర్థిక సహాయంపొందివుండరాదు. అయితే, అర్చక సంక్షేమ ట్రస్టు ద్వారా లబ్ది పొందిన విద్యార్థులు అదనంగా ఈ పథకం క్రింద లబ్ది పొందుటకు అర్హులు.
- కోర్సు వారీగా ఆర్థిక సహాయం వివరాలతో బాటు అర్హతకు సంబంధించిన నియమ నిబంధనల వివరాలను ఈ డాక్యుమెంటుకు చేర్చిన 'అనుబంధం' లో ఇవ్వటమైనది.

**దరఖాస్తు ప్రక్రియ**

- ఈ పథకానికి రిజిస్ట్రేషను 2016 జూన్ లో ప్రారంభమవుతుంది.
- అర్హులైన అభ్యర్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో మాత్రమే పూరించి సమర్పించాలి. (www.andhrabrahmin.ap.gov.in) (ఏదైనా ఇబ్బంది వుంటే టోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు)
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdf ఫార్మాట్ లో) అప్ లోడ్ చేయాలి :
  - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డులు
  - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల, ఆదాయ మరియు నివాస ధృవీకరణ పత్రం లేదా విద్యార్థి పేరుమీద 'మీ-సేవ' జారీ చేసిన ఒక సమీకృత (కుల, ఆదాయ, నివాస) ధృవపత్రాన్ని ఒకే pdf ఫైలులో సమర్పించాలి.
  - గత అన్ని సంవత్సరాల మార్కుల షీట్లు (ఎస్. ఎస్. సి. మొదలు)
  - 2016-17 విద్య సంవత్సరానికి పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్/ విశ్వవిద్యాలయం వారు ఇచ్చిన స్టడీ సర్టిఫికేట్
  - ఆంధ్రా బ్యాంకు ఖాతా పాస్ పుస్తకం కాపీ ( విద్యార్థి ఖాతా ఆంధ్రా బ్యాంకు లో మాత్రమే వుండాలి. అయితే ఆంధ్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే).
  - విద్యార్థి యొక్క పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ ( 50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
- ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించటానికి తుది గడువు 2016 సెప్టెంబరు 30.

**ఎంపిక విధానం**

- దరఖాస్తుల పరిశీలన, వడబోత, అంతిమ ఎంపికను రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ(SLSC) క్రింద తెలిపిన వర్గీకరణ ప్రాధాన్యతా క్రమాన్ని అనుసరించి చేస్తుంది:
  - అనాధ
  - ఒంటరి తల్లి
  - శారీరక వైకల్యం
  - బాలికా విద్యార్థిని
  - ఆర్థికంగా నిరుపేద
- నిర్ణీత మొత్తాన్ని ('అనుబంధం' లో వివరాలు ఇవ్వడమైనది) ఒకే దఫా ఆర్థిక సహాయంగా ఎంపిక చేసిన విద్యార్థుల సేవింగ్సు బ్యాంకు ఖాతాలో ఆన్ లైన్ లో క్రెడిట్ చేస్తారు.
- అర్హతలో / ఎంపిక ప్రక్రియలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీకి ఇవ్వటమైంది. వారి నిర్ణయమే అంతిమం.

**భారతీ విద్యా పథకం** **అనుబంధం**

**2016-17 విద్య సంవత్సరానికి కోర్సు వారీగా అర్హత నిబంధనలు, ఆర్థిక సహాయం వివరాలను సూచించే పట్టిక**

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్థిక సహాయం |
|---|---|---|---|
| 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు | - అనాథ పిల్లలు లేదా వికలాంగులు లేదా తల్లిదండ్రులలో ఒక్కరే (single parent) వున్న వారి పిల్లలు అర్హులు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు (తల్లిదండ్రులు ఇద్దరూ జీవించి ఉన్నా కూడా) అర్హులు.<br>- సంరక్షకుడు / తల్లి లేదా తండ్రి ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లి / తండ్రి / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా గుర్తింపు పొందిన / ప్రసిద్ధి చెందిన పాఠశాలలో చదువుతూ వుండాలి. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు కూడా ఒకే pdf లో.<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో.<br>- వికలాంగ ధృవీకరణ పత్రం.<br>- 2016-17 విద్యా సంవత్సరానికి పాఠశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- తల్లిదండ్రులలో మరణించిన వారి మరణ ధృవీకరణ పత్రం.<br>- విద్యార్థి / తల్లి / తండ్రి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం.<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో). | రూ.5,000 |
| 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు | - అనాథ పిల్లలు లేదా వికలాంగులు లేదా తల్లిదండ్రులలో ఒక్కరే (single parent) వున్న వారి పిల్లలు అర్హులు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు (తల్లిదండ్రులు ఇద్దరూ జీవించి ఉన్నా కూడా) అర్హులు.<br>- సంరక్షకుడు / తల్లి లేదా తండ్రి ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లి / తండ్రి / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా గుర్తింపు పొందిన / ప్రసిద్ధి చెందిన పాఠశాలలో చదువుతూ వుండాలి. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు కూడా ఒకే pdf లో.<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో.<br>- వికలాంగ ధృవీకరణ పత్రం.<br>- 2016-17 విద్యా సంవత్సరానికి పాఠశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- తల్లిదండ్రులలో మరణించిన వారి మరణ ధృవీకరణ పత్రం.<br>- విద్యార్థి / తల్లి / తండ్రి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో). | రూ.10,000 |

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్థిక సహాయం |
|---|---|---|---|
| | | | |
| ఇంటర్మీడియట్ 1వ సంవత్సరం లేక తత్సమానం (పాలిటెక్నిక్ 1వ, 2వ సంవత్సరం, ఐ.ఐ.టి. 1వ సం., డి.ఎడ్. 1 వ సం., డి. ఫార్మసీ 1వ సం. మొ.) | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు కూడా ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- 2016-17 విద్యా సంవత్సరానికి కళాశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | రూ.12,000 |
| ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం లేక తత్సమానం (పాలిటెక్నిక్, ఐ.ఐ.టి., డి.ఎడ్., డి. ఫార్మసీ మొ. చివరి సంవత్సరం) | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు కూడా ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- గత సంవత్సరాల మార్కుల పత్రాలు (ఇంటర్ 1వ సంవత్సరం / పాలిటెక్నిక్ 1వ మరియు 2వ సంవత్సరం /ఐ.టి.ఐ. 1వ సంవత్సరం మొ..)<br>- 2016-17 విద్యా సంవత్సరానికి కళాశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | రూ.20,000 |

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్థిక సహాయం |
|---|---|---|---|
| | | | |
| గ్రాడ్యుయేషన్ 1వ మరియు 2వ సం., బి.ఇడి. 1వ సం. (10+2 తర్వాత 3 సం. వ్యవధి గల ఏ రెగ్యులర్ కోర్సు అయినా ఈ విభాగంలో వస్తుంది. అంటే బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి. మొ..) | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు కూడా ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- 1వ సం. చదువుతున్నట్లయితే ఇంటర్మీడియట్ మార్కుల పత్రం<br>- 2వ సం. చదువుతున్నట్లయితే గ్రాడ్యుయేషన్ 1వ సం. మార్కుల పత్రం<br>- 2016-17 విద్యా సంవత్సరానికి కళాశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | రూ.15,000 |
| గ్రాడ్యుయేషన్ చివరి సం. (10+2 తర్వాత 3 సం. వ్యవధి గల ఏ రెగ్యులర్ కోర్సు అయినా ఈ విభాగంలో వస్తుంది. అంటే బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి. మొ..) | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు కూడా ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- గ్రాడ్యుయేషన్ 1వ, 2వ సం.ల మార్కుల పత్రాలు ఒకే pdf లో<br>- 2016-17 విద్యా సంవత్సరానికి కళాశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | రూ.25,000 |

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్ధిక సహాయం |
|---|---|---|---|
| | | | |
| వృత్తి విద్యాకోర్సుచివరి సంవత్సరం తప్ప తక్కిన అన్ని సం.లు<br>(10+2 తర్వాత 4 సం.లు లేక అంతకుమించినవ్యవధిగల ఏ వృత్తి విద్యా కోర్సు అయినా ఈ విభాగంలో వస్తుంది.<br>అంటే బి.టెక్., బి.ఆర్క్.,ఎం.బి.బి.ఎస్., బి.ఏ.ఎం.ఎస్., బి.హెచ్.ఎం.ఎస్., బి.పి.టి., బి.ఫార్మసీ, ఫార్మ్-డి, బి.వి.ఎస్.సి., బి.ఎస్.సి. (అగ్రి) మొ..) | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో భారత్ లో ఎక్కడైనాఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- బి.టెక్. 1వ సం. కు దరఖాస్తు చేసుకునేవారు ఎం.సెట్ 2016 లో 50,000 లోపు ర్యాంకు పొంది వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - విద్యార్థిమరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు కూడా ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- 1వ సం. చదువుతున్నట్లయితే ఇంటర్మీడియట్ మార్కుల పత్రం.<br>- 1వ సం. కాక వేరే సం. చదువుతున్నట్లయితే కోర్సు వెనుకటి సంవత్సరాల మార్కుల పత్రాలు అన్నీ ఒకే pdf లో<br>- 2016-17 విద్యా సంవత్సరానికి కళాశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం. (ఆంప్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే)<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | రూ.20,000 |
| వృత్తి విద్యా కోర్సు చివరి సంవత్సరం<br>(10+2 తర్వాత 4 సం.లు లేక అంతకుమించినవ్యవధిగల ఏ వృత్తి విద్య కోర్సు అయినా ఈ విభాగంలో వస్తుంది.<br>అంటే బి.టెక్., బి.ఆర్క్., ఎం.బి.బి.ఎస్., బి.ఏ.ఎం.ఎస్., బి.హెచ్.ఎం.ఎస్., బి.పి.టి., | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో భారత్ లో ఎక్కడైనాఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - విద్యార్థిదే గాక తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- కోర్సు యొక్క వెనుకటి అన్ని సెమిస్టర్ల / సంవత్సరాల మార్కుల పత్రాలు అన్నీ ఒకే pdf లో (సైజు ఒక్కొక్క సెమిస్టర్ కు 250 kb)<br>- 2016-17 విద్యా సంవత్సరానికి కళాశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం. (ఆంప్రప్రదేశ్ వెలుపల | రూ.35,000 |

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్థిక సహాయం |
|---|---|---|---|
| బి.ఫార్మసీ, ఫార్మా-డి, బి.వి.ఎస్.సి.,బి.ఎస్.సి. (అగ్రి) మొ..) | | చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే)<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | |
| వృత్తి విద్యా కోర్సు –ఛార్టర్డ్ అకౌంటెంట్ ఇంటర్ (ఐ.పి.సి.సి.) | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- CPT ఉత్తీర్ణత సాధించి వుండాలి (2015 కు ముందు మాత్రం కాదు). మే 2016 లేక నవంబరు 2016 లో జరిగే ఇంటర్ (IPCC) కోర్సు పరీక్షకు రిజిస్టరు చేయించుకొని, ఫీజు చెల్లించి వుండాలి.<br>- అదే పరీక్ష (IPCC లేక ఫైనల్) కు ఇంతకు ముందు ఈ సంస్థ నుండి లబ్ధి పొంది వుండరాదు. | - విద్యార్థిదే గాక తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - రెండు ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- ఇంటర్మీడియెట్ / గ్రాడ్యుయేషన్ మార్కుల పత్రం<br>- అండర్ గ్రాడ్యుయేట్ కై CPT ఉత్తీర్ణుడైనట్లు ఋజువు<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం. (ఆంధ్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే)<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | రూ.20,000 |
| వృత్తి విద్యా కోర్సు –ఛార్టర్డ్ అకౌంటెంట్ ఫైనల్ | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- ఇంటర్ (IPCC) కోర్సుకు చెందిన రెండు గ్రూపులనూ 2011 తర్వాత ఉత్తీర్ణుడై మే 2016, లేక నవంబరు 2016 లో జరిగే C.A. ఫైనల్ పరీక్షకై రిజిస్టర్ చేయించుకొని ఫీజు చెల్లించి వుండాలి.<br>- అదే పరీక్ష (IPCC లేక ఫైనల్) కు ఇంతకు ముందు ఈ సంస్థ నుండి లబ్ధి పొంది వుండరాదు. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు - ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- IPCC (రెండు గ్రూపులూ) ఉత్తీర్ణుడైనట్లు ఋజువు<br>- CA ఫైనల్ పరీక్షకై రిజిస్ట్రేషన్ మరియు ఫీజు చెల్లింపు ఋజువు.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం. (ఆంధ్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా | రూ.35,000 |

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్థిక సహాయం |
|---|---|---|---|
| | | ఆమోదయోగ్యమే)<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | |
| పోస్ట్ గ్రాడ్యుయేషన్ - చివరి సంవత్సరం తప్ప తక్కిన అన్ని సం.లు<br>[గ్రాడ్యుయేషన్ (10+2+3) తర్వాత 2సం.లు లేక అంతకు మించిన వ్యవధి గల ఏ కోర్సు అయినా ఈ విభాగంలో వస్తుంది. అంటే ఎమ్.ఎస్.సి., ఎమ్.ఏ., ఎమ్.కాం., ఎం.టెక్., ఎం.డి., ఎం.ఫార్మ్, ఎం.బి.ఏ ము..] | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో భారత్ లో ఎక్కడైనాఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- వర్తించే పక్షంలో కోర్సుకు సంబంధించి వెనుకటి సంవత్సరము(ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల/ సంరక్షకుని ఆధార్ కార్డు- రెండు ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- 1వ సం. PG చదువుతున్నట్లయితే గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్.<br>- 2వ సం. చదువుతున్నట్లయితే PG 1వ సం. మార్కుల పత్రాలు.<br>- 2016-17 విద్యా సంవత్సరానికి కళాశాల / విశ్వవిద్యాలయం ఇచ్చిన స్టడీ సర్టిఫికేట్<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం. (ఆంప్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే)<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | రూ.20,000 |
| పోస్ట్ గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం<br>[గ్రాడ్యుయేషన్ (10+2+3) తర్వాత 2సం.లు లేక అంతకు మించిన వ్యవధి గల ఏ కోర్సు అయినా ఈ విభాగంలో వస్తుంది. అంటే ఎమ్.ఎస్.సి., ఎమ్.ఏ., ఎమ్.కాం., ఎం.టెక్., ఎం.డి., ఎం.ఫార్మ్, ఎం.బి.ఏ ము..] | - తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- సంరక్షకుడు / తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- 2016-17 విద్యా సంవత్సరంలో ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- వర్తించే పక్షంలో కోర్సుకు సంబంధించి వెనుకటి సంవత్సరము(ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - విద్యార్థి మరియు తల్లిదండ్రుల/ సంరక్షకుని ఆధార్ కార్డు- రెండు ఒకే pdf లో<br>- కుల, ఆదాయ ధృవపత్రాలు, లేక విద్యార్థి పేరు మీద ఇచ్చిన సమీకృత (కుల, ఆదా మరియు నివాస) ధృవపత్రం ఒకే pdf లో<br>- ఎస్. ఎస్. సి. మార్కుల పత్రం<br>- కోర్సుకు సంబంధించి వెనుకటి సంవత్సరాల మార్కుల పత్రాలు అన్నీ.<br>- 2016-17 విద్యా సంవత్సరానికి కళాశాల / విశ్వవిద్యాలయం ఇచ్చిన స్టడీ సర్టిఫికేట్<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు పాస్ పుస్తకం. (ఆంప్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా | రూ.35,000 |

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్థిక సహాయం |
|---|---|---|---|
| | | ఆమోదయోగ్యమే)<br>- విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్(jpeg ఫార్మాట్ లో) | |